స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఆగస్టు 9 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ పెవిలియన్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్‌శాఖ అధికారులు గ్రౌండ్‌ను సిద్ధం చేసి అతిథులతో పాటు వేడుకలకు హాజరయ్యే వారికి తాగునీటిని అందించాలని ఆదేశించారు. స్టేజీ డెకరేషన్ పనులను ఆర్‌అండ్‌బీ అధికారులు, విద్యుత్ సరఫరాలో సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు సాంస్కృతిక కార్యక్రమాలు, డీఆర్డీవో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతి శాఖ నుంచి ముగ్గురి పేర్లను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఆయన కోరారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు మండల, జిల్లా స్థాయిలో ఉద్యోగులు, పోలీసులు, పాత్రికేయులకు క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

అంబాల మల్లయ్య ఆశయాల సాధనకు పాటుపడాలి


నివాళులర్పిస్తున్న గీత సంఘం నాయకులు

జనగామ రూరల్, ఆగస్టు 9 : కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన నేత అంబాల మల్లయ్య అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెంబర్తిలో గీతన్నల చైతన్య యాత్ర, అమరుల యాది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటమల్లయ్య మాట్లాడుతూ అంబాల మల్లయ్య ఆశయాల సాధనకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ మూల రవి, నాయకులు వడ్లకొండ వెంకటేశ్, బసవగాని మహేందర్, మార్క ఉపేందర్, అంబాల శ్రీనివాస్, శంకరయ్య, సంపత్, రఘునాథ్, బైరు బాలరాజు, అంజయ్య పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 9 : మండలంలోని మోడల్ స్కూల్‌లో 6,7 తరగతులతోపాటు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కొమ్ము శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక విడుదల చేశారు. ఈ నెల 12, 13 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్పాట్ అడ్మిషన్ల కోసం పరీక్ష నిర్వహిస్తామన్నారు. వివరాలకు 98485 61693 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

ప్రతి ఒక్కరూ సేవాదృక్పథం కలిగి ఉండాలి

విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేస్తున్న నాయకులు

పాలకుర్తి, ఆగస్టు 9: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. వీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని వావిలాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు మొలుగూరి యాకయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ వీఆర్ ఫౌండేషన్ ఆరంభంలోనే మంచి కార్యక్రమం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఇందుకు అందరూ సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరిగాని కుమార్‌స్వామిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, గాదెపాక భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పొతుగంటి నర్సయ్య పాల్గొన్నారు.

సీపీని కలిసిన చిల్పూరు ఎస్సై నవీన్‌కుమార్

సీపీకి మొక్కను ఇస్తున్న ఎస్సై

చిల్పూరు,ఆగస్టు 9 : వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝాను స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం హనుమకొండలోని కమిషనరేట్‌లో సీపీకి పూల మొక్కను అందించారు. సీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MUBIN SULTANA** W/o **Md Khaja Shamsuddin** R/o H.No. 2-7-848, Alipura, Subedari, Hanamkonda, Hanumakonda Dist., T.S. In my Passport my Spouse Name has been wrongly mentioned as **MOHAMMED KHAJA SHAMSHUDDIN GULRAIZ** instead of **MD KHAJA SHAMSUDDIN.**

NTW-000

CHANGE OF NAME

I, **KONDAVEETI DHANRAJ** S/o **KONDAVEETI BARTHALOMAIAH** R/o H.N.o. 5-161/1, Vanchanagiri Village of Geesugonda Mandal, Warangal District, T.S. In my Passport my Name has been wrongly mentioned as **KONDAVEETI DHANARAJ** instead of **KONDAVEETI DHANRAJ.**

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.

NTW-314865

డాక్యుమెంట్స్ పోయినది

పత్తి సాయికిరణ్ దస్తావేజు నెం. 6696/2022 ద్వారా పాశం శశిరేఖ గారి నుండి ఖరీదు చేసినటువంటి దాని యొక్క లింక్ డాక్యుమెంట్ నెం. 4411/2013, తేది. 22-5-2013 జనగాము నుండి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో జిరాక్స్ సెంటర్‌లో జిరాక్స్ తీసుకొన్న తర్వాత పోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దయచేసి దొరికినవారు వెంటనే సంప్రదించగలరు.

Call: 6303368170

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

వనమహోత్సవంలో జడ్పీ సీఈవో సరిత

ఆలింపూర్‌లోని వనమహోత్సవంలో జడ్పీ సీఈవో సరిత

స్టేషన్ ఘన్‌పూర్‌లో మొక్కలు నాటుతున్న జీపీ సిబ్బంది

బచ్చన్నపేట, ఆగస్టు 9 : గ్రామాల్లో వనాలుంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జడ్పీ సీఈవో సరిత అన్నారు. శుక్రవారం మండలంలోని ఆలింపూర్‌లోని టీకేపీలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్, ఎంపీడీవో మల్లికార్జున్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, ఏపీవో కృష్ణ కలిసి వెయ్యి మొక్కలు నాటారు. సరిత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవాన్ని ఉద్యమంలా కొనసాగించాలన్నారు. ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా అక్కడ మొక్కలు నాటాలన్నారు. టీకేపీలో పండ్ల మొక్కలు నాటాలన్నారు. సీతాఫలాలు పెంచడంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. జామ, నిమ్మ, ఉసిరి, బొప్పాయి, చింత చెట్లు నాటాలన్నారు. వర్షాభావంలో జనగామ జిల్లా ముందున్నందున అందరూ మొక్కలు నాటి అడవుల విస్తీర్ణం పెంచాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ జలంధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, టీఏలు కరుణాకర్, స్వామి, భాను, మాజీ ఎంపీటీసీ మసూద్, కారోబార్ మురళి, అంగన్‌వాడీ టీచర్లు వినోద, విజయ, రమాదేవి, ఏఎన్‌ఎంలు మమత, రజిత, సంపూర్ణ, వీవోఏలు లలిత, కవిత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కూరగాయల సాగు భేష్

ఆలింపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ వలబోజు రమాదేవి కృషితో కూరగాయల సాగుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని జడ్పీ సీఈవో సరిత అన్నారు. మరిన్ని కూరగాయలు సాగు చేయాలని సూచించారు. అనంతరం బచ్చన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వీధుల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం నిర్వహించామని ఇన్‌చార్జి ఎంపీడీవో సదానందం అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు శివునిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈజీఎస్ ఏపీవో ప్రేమయ్య మాట్లాడుతూ వన మనహోత్సవంలో 78 వేలు మొక్కలు నాటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, ఏదునూరి సత్యం, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ జాంబ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్లలో మొక్కలు నాటుతున్న వసంత

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుక్రవారం స్వచ్ఛదనం– పచ్చదనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డీఆర్డీఏ పీడీ వసంత హాజరై మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ వన మహోత్సవంలో నాటిన మొక్కలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్, ఎంపీడీవో నాగ శేషాద్రిసూరి, ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ నర్సింహులు, ఏపీవో నరిగె కుమార స్వామి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అఖిలేశ్, టీఏ యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలను వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న పోస్టర్ అధికారి రమాదేవి

చిల్పూరు, ఆగస్టు 9: మండలంలోని వెంకటాద్రిపేటలో నిర్వహించిన సమావేశంలో పోస్టల్ శాఖ హనుమకొండ సబ్ డివిజన్ ఏఎస్‌పీ మూల రమాదేవి మాట్లాడారు. పోస్టాఫీసుల్లో పొదుపు ఖాతాలను, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీనివాస్, వెంకటాద్రిపేట పోస్ట్‌మాస్టర్ కుసుమ గణేశ్, తపాలా సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పిట్టల బాబు, అం గన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : తపాలాశాఖ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జనగామ ఈస్ట్ పోస్ట్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మట్లాడారు. ఈ కార్యక్రంలో పోస్టల్ సిబ్బంది యాదగిరి పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు గిరిజన మహిళ చిత్రపటం అందజేత

గిరిజన మహిళ చిత్రాన్ని మంత్రి సీతక్కకు అందిస్తున్న రేఖ

బచ్చన్నపేట, ఆగస్టు 9 : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రదర్శనలో రాష్ట్ర మంత్రి సీతక్కకు మండలంలోని బండనాగారానికి చెందిన ఇజ్జిగిరి రాములు కుమార్తె రేఖ గిరిజన మహిళా చిత్రాన్ని అందించారు. రేఖ స్వయంగా గీసిన చిత్రాన్ని చూసి న మంత్రి సీతక్క అభినందించారు. విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు.

పోచన్నపేటలో కలప లారీ పట్టివేత

బచ్చన్నపేట, ఆగస్టు 9 : అక్రమంగా తరలిస్తున్న కలప లారీనీ బచ్చన్నపేట పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో మండలంలోని పోచన్నపేట నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కలపను తరలిస్తున్న లారీని గమనించి అడ్డుకున్నారు. దీనిని అటవీశాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేశామని వెల్లడించారు. ఎవరైనా అక్రమంగా కలప రవాణ చేసినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

జనగామలో సైబర్ మోసం..

కండక్టర్ అకౌంట్ నుంచి రూ.11.21 లక్షలు స్వాహా

జనగామ చౌరస్తా, ఆగస్టు 9 : ఆర్టీసీ జనగామ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పోలోజు రామేశ్వర్ బ్యాంకు ఖాతాలోంచి సైబర్ నేరగాళ్లు రూ.11 లక్షల 21 వేలు కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న రామేశ్వర్ సెల్‌ఫోన్‌కు ఈ నెల 8న తను వేతనం పొందే యూనియన్ బ్యాంకు పేరిట 9461701270 నంబర్ నుంచి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. సెల్ ఫోన్ నంబర్‌తో పాటు ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని అందులో ఉంది. దీనిని నిజమని నమ్మిన రామేశ్వర్ వాట్సాప్ లింక్‌ను ఓపెన్ చేసి తన బ్యాంకు ఖాతా వివరాలను అందులో నమోదు చేశాడు. శుక్రవారం ఉదయం 9 గంటలకు తన సెల్ నంబర్ పనిచేయకపోయే సరికి కస్టమర్ కేర్‌కు ఫోన్ చేస్తే ఆ నంబర్ బ్లాక్ అయిందని సమాచారం ఇచ్చారు. ఆందోళనతో బ్యాంకు బ్యాలెన్స్ చెక్ చేసుకునే సరికి అందులో రూ.142 మాత్రమే ఉన్నాయి. జరిగిన మోసంపై బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు స్థానిక అర్బన్ పీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నేరాల నియంత్రణకు సహకరించాలి : సీఐ

కొడకండ్ల, ఆగస్టు 9 : సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని, మోసగాళ్లను కట్టడి చేసేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రలోని గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆయన మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు నాటాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.. ఎస్సై శ్రావణ్‌కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

జనగామ చౌరస్తా, ఆగస్టు 9 : తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డు అంబేద్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. రమాదేవి మాట్లాడుతూ ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వాలని ఆమె సూచించారు. పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణులు ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, పాలు, చిరుధాన్యాలు తీసుకోవాలని ఆమె సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం రెండు సీలింగ్ ఫ్యాన్లు, కుర్చీలు, ఆట వస్తువులను అందించిన దాతలు కౌన్సిలర్ రామగళ్ల అరుణ విజయ్‌కుమార్, తాళ్లపల్లి సురేశ్, చెన్నోజు సుందరయ్య, శంకర్ సింగ్‌ను ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో సత్యవతి, సూపర్‌వైజర్ పూర్ణిమ, మిషన్ శక్తి కోఆర్డినేటర్లు శారద, పవిత్ర, అంగన్‌వాడీ టీచర్ జీ అనిత, ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దేవరుప్పుల, ఆగస్టు 9: దేవరుప్పుల, ధర్మాపురం సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సుధాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సబ్‌స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా దేవరుప్పుల పరిధి లోని గ్రామాల్లో ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు, ధర్మా పురం పరిధిలోని గ్రామాల్లో ఉదయం 11.30 నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

బంగ్లాదేశ్‌లో దాడులను ఖండించాలి

జనగామ చౌరస్తా, ఆగస్టు 9 : బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులు హేయమైన చర్య అని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో బజరంగ్ దళ్, హిందూ వాహిని, విశ్వ హిందూ పరిషత్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, బీజేపీ, బతుకమ్మకుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దాడుల్లో క్షతగాత్రులైన వారికి సంఘీభావంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులను వెలిగించారు. పలువురు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్త, పవన్ శర్మ, ముక్క స్వామి, పిట్టల సత్యం, శివరామకృష్ణ, అర్జున్ సింగ్, నాగేశ్, అభిషేక్, బతుకమ్మకుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరు వెంకటేశ్వర్లు, గన్ను కార్తీక్, నవీన్, అంజిరెడ్డి, రమేశ్, మహేందర్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్‌ల అందజేత

చిల్పూరు ఆగస్టు 9 : మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో దివ్యాంగులకు శుక్రవారం ఆర్టీసీ బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన దివ్యాంగులకు వరంగల్–1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు బస్‌పాస్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న మల్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డుతో వచ్చి బస్‌పాస్‌లు తీసుకోవాలని కోరారు. దీనికి చిన్నపెండ్యాల, రాజవరం, చిల్పూరు, వెంకటాద్రిపేట, మల్కాపూర్, శ్రీపతిపల్లి, కొమ్ముగుట్ట గ్రామాల వారు హాజరు కావాలని ఆయన సూచించారు.

జనగామ అర్బన్ సీఐగా దామోదర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న దామోదర్‌రెడ్డి

జనగామ చౌరస్తా, ఆగస్టు 9 : జనగామ అర్బన్ సీఐగా పీ దామోదర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వరంగల్ సీసీఎస్‌లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న దామోదర్‌రెడ్డిని జనగామ సీఐగా బదిలీ చేస్తూ గురువారం వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మల్యాల సర్కిల్ నుంచి రెండు వారాల క్రితం ఆయన వరంగల్ సీసీఎస్‌కు బదిలీపై వచ్చారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా జనగామ అర్బన్ పీఎస్‌కు దామోదర్‌రెడ్డి ఇన్‌స్పెక్టర్‌గా వచ్చారు. మొన్నటి వరకు ఇక్కడ సీఐగా విధులు నిర్వర్తించిన ఎల్ రఘుపతిరెడ్డికి ఇటీవల న్యాయవాద దంపతులతో జరిగిన వివాదంలో బదిలీ వేటుపడింది.

విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలి

డీసీపీ రాజమహేంద్రనాయక్

జఫర్‌గఢ్‌లో మాట్లాడుతున్న రాజమహేంద్రనాయక్

జఫర్‌గఢ్, ఆగస్టు 9 : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువులో రాణించి ఉనత్న లక్ష్యాలు సాధించాలని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్కూల్ ప్రిన్సిపాల్ డీ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్లను ర్యాగింగ్ పేరుతో మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ర్యాగింగ్ చేస్తే 1996 చట్టం ప్రకారం మూడేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. ఇలాంటి సమస్యలున్నప్పుడు డయల్ 100కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. గ్రామాల్లో గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. గంజాయి అమ్మినా, కొనుగోలు చేసినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరగాళ్లను అరికట్టాలని, సెల్‌ఫోన్లలో వచ్చే అనవసర లింకులను ఓపెన్ చేయొద్దన్నారు. పోకిరీల చేష్టలపై విద్యార్థినులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఫిర్యాదు చేయాలన్నారు. అత్యవసరమైతే డయల్ 100 కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ ఆవరణలో డీసీపీ రాజ మహేంద్రనాయక్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్సై రామ్ చరణ్, ఉపాధ్యాయులు జానీనాయక్, మహేందర్, గణేశ్, కిరణ్‌కుమార్, నరేశ్, రాజు, శ్రీనాథ్, నాగలక్ష్మి, మమత, పావని, జ్యోత్స్న, సంధ్య, పీఈటీలు రాజు, శ్రీనాథ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు అక్టోబర్ 15లోపు ఉత్తర్వులు

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 9 : సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టనున్నామని, దీనిపై అక్టోబర్ 15లోపు ఉత్తర్వులు వస్తాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతికి తావు లేకుండా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. స్టేషన్ ఘనపూర్‌లో వంద పడకల ఆసుపత్రి నిర్మించి పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమన్నారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయాల సముదాయాల భవనం ఏర్పాటుకు త్వరలోనే నిధులు మంజూరవుతాయన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు వెళ్లే ప్రధాన కాల్వ పూడికతీత, లైనింగ్ పనులకు నిధులు మంజూరు కాగానే పనులు చేపడుతామన్నారు. జఫర్‌గఢ్ పెద్ద చెరువును రిజర్వాయర్‌గా మార్చనున్నామని ఆయన వివరించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి కుడి కాల్వ ద్వారా రఘునాథపల్లి, లింగాలఘనపురం మండలాలతో పాటు జీడికల్ వరకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. కాల్వ పనుల బిల్లులు రాకపోకవడంతో సదరు కాంట్రాక్టర్ పనులను ఆపారని శ్రీహరి తెలిపారు. దీనిపై మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. రూ. 104 కోట్లతో వేలేరు, చిల్పూరు మండలాల్లోని ఎత్తైన గ్రామాలకు సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసుకున్నామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. వీటితోపాటు ఆర్ అండ్ బీ నుంచి రూ.100 కోట్లు, పంచాయతీరాజ్ నుంచి రూ.100 కోట్లతో తో ప్రధానమైన రోడ్ల విస్తరణ పనులు చేపడుతామని శ్రీహరి వెల్లడించారు. రాష్ట్రంలో మొదటి విడుతగా 25 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్‌ల నిర్మాణానికి నిధులు మంజూరవ్వగా, వీటిలో స్టేషన్ ఘనపూర్ ఉందన్నారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ, జిల్లా, మండల అధ్యక్ష పదవులకు నామినేషన్ల ప్రక్రియ జరుగుతుందని, వీటిని ఏకగ్రీవం చేసేలా కృషి చేయాలని ఆయన సూచించారు.